క్లుప్తంగా

నేడు కృష్ణాష్టమి వేడుకలు

గిద్దలూరు రూరల్: పట్టణంలోని శ్రీ వేణుగోపాలస్వామి ఆలయంలో బుధవారం నుంచి కృష్ణాష్టమి జన్మదిన వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ అధ్యక్షుడు ఓ.వెంకటయ్య యాదవ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. భక్తులు పెద్ద ఎత్తున హాజరు కావాలని ఆయన కోరారు.

నేడు గడప గడపకు మన ప్రభుత్వం

రాచర్ల: మండలంలోని అనుమలవీడులో బుధవారం ఉదయం 11 గంటలకు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించనున్నట్లు వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ యేలం మురళీకృష్ణ మంగళవారం తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే అన్నా వెంకట రాంబాబు హాజరవుతారని పేర్కొన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి మండలంలోని జెడ్పీటీసీ, సర్పంచ్‌లు, ఎంపీటీసీలతో పాటు వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

కక్రోలలో కూడా..

పెద్దారవీడు: మండలంలో ఏనుగులదిన్నెపాడు సచివాలయం పరిధి కక్రోలలో గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమం బుధవారం సాయంత్రం 4 గంటలకు నిర్వహించనున్నట్లు వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ పాలిరెడ్డి కృష్ణారెడ్డి మంగళవారం తెలిపారు. ముఖ్య అతిథిగా పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ హాజరవుతారని, జెడ్పీటీసీ, ఎంపీపీ, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, గ్రామ సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, వలంటీర్లు, కార్యకర్తలు హాజరు కావాలని ఆయన కోరారు.

డీజే మైక్‌సెట్ బహూకరణ

గిద్దలూరు రూరల్: పట్టణంలోని శ్రీ వేణుగోపాలస్వామి ఆలయానికి ఉద్యానవన శాఖ అధికారి నన్నెబోయిన మోహన్ కృష్ణయాదవ్ డీజే మైక్ సెట్‌ను మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ అధ్యక్షుడు ఓ.వెంకటయ్య ఆయన్ను ప్రత్యేకంగా అభినందించారు. ఆలయ అభివృద్ధికి సహకరించిన ప్రతి ఒక్కరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఆలయ కమిటీ సభ్యులు బాలగురవయ్య, రమేష్ పాల్గొన్నారు.

మోతాదుకు మించి సాగు చేయండి

కురిచేడు: ఆలస్యంగా వర్షాలు కురవటం వలన రైతులు విత్తనాలు మోతాదుకు మించి విత్తాలని మండల వ్యవసాయాధికారి పి. మధుబాబు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెలాఖరు లోపు ఎల్‌ఆర్‌జి 52 రకం విత్తనాలు విత్తుకోవటం మంచిదని సూచించారు.

ఈసీజీ సేవలు ప్రారంభం

కురిచేడు: స్థానిక ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో మంగళవారం ఈసీజీ సేవలను సర్పంచ్ కేసనపల్లి కృష్ణయ్య ఎంపీటీసీలు బుల్లం వెంకటనర్సయ్య, కానాల శివారెడ్డితో కలిసి ప్రారంభించారు. వైద్యాధికారి పి. ప్రవీణ్ పరీక్షలు చేశారు. ఫ్లోరోసిస్ దివ్యాంగులు 23 మందికి వాకర్స్, 13 మందికి వెన్నెముక బెల్టులను పంపిణీ చేశారు. ఎస్. రామకృషణ, సిబ్బంది పాల్గొన్నారు.

వైఆర్ జెడ్పీ విద్యార్థుల ప్రతిభ

కురిచేడు: నియోజకవర్గ స్థాయిలో ప్రజా సంకల్పవేదిక నిర్వహించిన టాలెంట్ టెస్ట్ పరీక్ష ఫలితాల్లో స్థానిక వైఆర్ జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాల విద్యార్థులు తమ ప్రతిభను చాటారు. వై. మల్లిక, వి. అభిషిక్త్‌లకు మంగళవారం బహుమతులు అందించారు.

ఫ్యామిలీ డాక్టర్ పేదలకు వరం

నాగులుప్పలపాడు: వైద్యాన్ని గ్రామాల్లో అందుబాటులోకి తీసుకొచ్చిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికే దక్కిందని ఆరోగ్యశ్రీ స్టేట్ స్పెషల్ ఆఫీసర్ డా. యాదాల అశోక్ బాబు అన్నారు. ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ ద్వారా గ్రామాల్లో అందిస్తున్న వైద్య సేవలను పరిశీలించే క్రమంలో బుధవారం మద్దిరాలపాడులో జరుగుతున్న ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ వైద్య శిబిరాన్ని పరిశీలించి రోగులతో మాట్లాడారు. అనంతరం ఆరోగ్యశ్రీ ద్వారా క్యాన్సర్ చికిత్స పొందుతున్న రోగుల ఇళ్ళకు స్వయంగా వెళ్ళి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని ముఖ్యమంత్రి పేదల కోసం చేపట్టిన ఈ మంచి కార్యక్రమం గురించి వివరించారు.

మహనీయుడు సర్వేపల్లి



మంత్రి సురేష్ నుంచి అవార్డు అందుకుంటున్న ఉపాధ్యాయుడు కృష్ణారెడ్డి



ధనిరెడ్డి వెంకటరెడ్డిని సన్మానిస్తున్న మంత్రి ఆదిమూలపు సురేష్

మార్కాపురం: డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జీవితం అందరికీ ఆదర్శనీయమని ఏ1 గ్లోబల్ విద్యాసంస్థల చైర్మన్, వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ మీర్జా షంషేర్ అలీబేగ్ పేర్కొన్నారు. మంగళవారం డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా కళాశాలలో ఆయన చిత్రపటానికి ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీధర్‌తో కలిసి నివాళులర్పించారు.

☛ ఎస్‌వీ లా కళాశాల, హార్టికల్చర్, అగ్రికల్చర్ కళాశాలల్లో సర్వేపల్లి చిత్రపటానికి చైర్మన్ నాదెళ్ల చంద్రమౌళి నివాళులర్పించారు. రాష్ట్రపతిగా దేశానికి చేసిన సేవలను కొనియాడారు. కళాశాల డీన్ డాక్టర్ ఆర్‌వీఎస్‌కే రెడ్డి పాల్గొన్నారు. స్థానిక బీసీ భవన్‌లో వైఎస్సార్ సీపీ బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి పిన్నిక లక్ష్మీ ప్రసాద్ ఆధ్వర్యంలో జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత జింకా నరసింహయాదవ్, ఉపాధ్యాయులు కె.వెంకటేశ్వర్లు, డీపీ వెంకటేశ్వర్లు, మహాలక్ష్మమ్మ, సుబ్బారావు, పద్మావతిని సన్మానించారు. కార్యక్రమంలో రంగస్వామిగౌడ్, రాజగోపాల్, బి చిన్న వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు. స్థానిక చైతన్య ఫార్మసీ కళాశాలలో నిర్వహించిన ఉపాధ్యాయ దినోత్సవంలో ప్రిన్సిపాల్ డాక్టర్ కృష్ణారెడ్డి, చైతన్య కాలేజీ ఆఫ్ నర్సింగ్ ప్రిన్సిపాల్ తులసి తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు ఆదర్శం సర్వేపల్లి

మార్కాపురం టౌన్: ఉపాధ్యాయులకు ఆదర్శం డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ అని జడ్పీ పాఠశాల హెచ్‌ఎం మునగాల చంద్రశేఖర్‌రెడ్డి అన్నారు. మంగళవారం ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని పాఠశాలలో 25 మంది ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. చేయూత ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎస్‌ఆర్‌పీ రామసుబ్బారెడ్డి, రిటైర్డు డీవైఈఓ సాయి లీల, విశ్రాంత ఆర్జేడీ డాక్టర్ అన్నపురెడ్డి వీరారెడ్డి, ఆర్‌పీ సుబ్బారెడ్డి తదితరులు మాట్లాడారు. అనంతరం డాక్టర్ కె.మధుసూధనశాస్త్రి, టి.నాగజగన్నాథ్, త్యాగరాజు, రవీంద్రారెడ్డి తదితరులను ఘనంగా సన్మానించారు.

☛ బాలికోన్నత పాఠశాలలో గురుపూజోత్సవానికి మున్సిపల్ చైర్మన్ చిర్లంచర్ల బాలమురళీకృష్ణ, ఎంఈఓలు రాందాస్‌నాయక్, టి.శ్రీనివాసులు హాజరయ్యారు. అనంతరం 17 మంది ఉత్తమ ఉపాధ్యాయులకు షీల్డులు, సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమంలో ఎస్టీయూ అధ్యక్షుడుఎర్రయ్యతదితరులు పాల్గొన్నారు.

బేస్తవారిపేట: మండలంలోని కొత్తపేట జెడ్పీ హైస్కూల్లో స్కూల్ అసిస్టెంట్ (బయోలాజికల్ సైన్స్) ఎస్‌వీఆర్ కృష్ణారెడ్డి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును మంగళవారం ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఒంగోలులో అందుకున్నారు. విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఆదేశాల మేరకు ఇంగ్లిష్ మీడియం బోధించే ఉపాధ్యాయులకు పరీక్ష నిర్వహించారు. ఈ పరీక్షలో కృష్ణారెడ్డి జీవశాస్త్రంలో ప్రథమ స్థానంలో నిలిచి ఇంగ్లిష్ మీడియంలో ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎన్నికయ్యారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఒంగోలు జరిగిన కార్యక్రమంలో మంత్రి ఆదిమూలపు సురేష్, జెడ్పీ చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ, ఇన్‌చార్జి కలెక్టర్ శ్రీనివాసులు, ఇన్‌చార్జి డీఈఓ వీఎస్ సుబ్బారావు చేతుల మీదుగా అవార్డు పొందారు. పాఠశాల హెచ్‌ఎం ఎం.రామచంద్రారెడ్డి, ఉపాధ్యాయులు, ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును అందుకున్న కృష్ణారెడ్డిని అభినందించారు.

పుల్లలచెరువు: సమాజానికి మార్గనిర్దేశకులు ఉపాధ్యాయులేనని ఎంఈవో ఇందిరాప్రసాద్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ఎమ్మార్సీ కేంద్రంలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణణ్ జయింతి సందర్భంగా ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఎంఈవో ఇందిరాప్రసాద్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తొలుత డాక్టర్ సర్వేపల్లి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.

పెద్దారవీడు: సమాజంలో ఉపాధ్యాయ వృత్తి చాల కీలకమైందని జెడ్పీటీసీ ఏర్వ చలమారెడ్డి అన్నారు. ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భంగా మంగళవారం ఎంఈఓ కార్యాలయంలో సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ రాధాకృష్ణన్ దేశానికి చేసిన సేవల గురించి కొనియాడారు. అనంతరం ఎంఈఓ-1 పి. శ్రీనివాసులు, ఎంఈఓ-2 సుబ్రహ్మణ్యంతో పాటు మండలంలో 12 మంది ఉత్తమ ఉపాధ్యాయులను శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానించారు.

పెద్దదోర్నాల: మండలంలో ఉపాధ్యాయ దినోత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన కంప్యూటర్ సైన్స్ అధ్యాపకులు డాక్టర్ నాగరాజు రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికై రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ చేతుల మీదుగా అవార్డు అందుకోవటం అభినందనీయమని ప్రిన్సిపాల్ మగ్బుల్ హుస్సేన్, అధ్యాపకులు హర్షం వ్యక్తం చేశారు. దీంతో పాటు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మండల వ్యాప్తంగా పలువురు ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. వైఎస్సార్ సీపీ మండల పార్టీ అధ్యక్షుడు గంటా వెంకట రమణారెడ్డి, ఎంపీపీ గుమ్మా పద్మజ, సర్పంచ్ చిత్తూరి హారిక, ఎంఈఓ మస్తాన్‌నాయక్‌తో పాటు మాజీ జెడ్పీటీసీ సభ్యులు అమిరెడ్డి రామిరెడ్డి, మైనారిటీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ అబ్దుల్ మజీద్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కొనకనమిట్ల: మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో మంగళవారం డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా గురుపూజోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మండలంలోని గొట్లగట్టు, మర్రిపాలెం జడ్పీ ఉన్నత పాఠశాలల్లో హెచ్‌ఎంలు విజయలక్ష్మి, నాగేశ్వరరావు, గొట్లగట్టు కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో ప్రిన్సిపాల్ రాఘవ సురేఖ ఆధ్వర్యంలో రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. విద్యార్థులు తమ గురువులను ఘనంగా సన్మానించారు. కస్తూర్బా పాఠశాలలో బాలికలు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహూతులను అలరించాయి.

ఉపాధ్యాయులకు ఆదర్శప్రాయుడు సర్వేపల్లి

ముండ్లమూరు: ఉపాధ్యాయులు సర్వేపల్లి రాధాకృష్ణన్ ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని హెచ్‌ఎం ఎల్ మాధవీలత అన్నారు. మంగళవారం స్థానిక ఆదర్శపాఠశాల, హైస్కూల్, పసుపుగల్లు ప్రాథమిక పాఠశాలలో నివాళులర్పించారు. బదిలీపై వెళ్తున్న విజయనిర్మలకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ప్రిన్సిపాల్ కె. పూర్ణచంద్రరావు, హెచ్‌ఎం బీఎస్ పూర్ణ చంద్రరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

తాళ్లూరు (ముండ్లమూరు): స్థానిక ఏబీసీ హైస్కూల్‌లో ఎంఈఓ జి. సుబ్బయ్య నివాళులర్పించారు. ఎంఈఓ -2 సుధాకర్, ఉపాధ్యాయులు వెంకటేశ్వరరావు, శ్రీనివాసరెడ్డి, కాలేషాబాబు, యలమందారావు పాల్గొన్నారు.

దర్శి: ప్రభుత్వ డిగ్రీ కళాశాల, కొత్తపల్లి ,తూర్పు వీరాయపాలెం, పొతకమూరులో సర్వేపల్లి చిత్రపటానికి పూల మాలలు వేశారు. ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులను సత్కరించారు.

దొనకొండ: మండలంలోని పాఠశాలల్లో సర్వేపల్లి రాధా కృష్ణన్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. విద్యార్థులకు ఆయన జీవిత చరిత్రను వివరించారు.

ఉత్తమ ఉపాధ్యాయులు వీరే

దర్శి: జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా పోతవరం ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు ధనిరెడ్డి వెంకటరెడ్డి, యర్రోబనపల్లి ప్రాథమిక పాఠశాలకు చెందిన తూము శ్రీను, తూర్పు వెంకటాపురం పాఠశాలకు చెందిన వై. శ్రీశైలం ఎంపికయ్యారు. వారిని మంత్రి ఆదిమూలపు సురేష్, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, ఎమ్మెల్యే నాగార్జున రెడ్డి, మేజర్‌గంగాడ సుజాత, ఆర్జేడీ సుబ్బారావు సత్కరించారు.



పెద్దారవీడు: ఎంఈఓ శ్రీనివాసులును సన్మానిస్తున్న జెడ్పీటీసీ, ఉపాధ్యాయులు



సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేస్తున్న షంషేర్ అలీబేగ్



పుల్లలచెరువు: రాధాకృష్ణన్ చిత్ర పటానికి నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు



మార్కాపురంలో మధుసూధన్‌శాస్త్రిని సన్మానిస్తున్న హెచ్‌ఎం చంద్రశేఖర్‌రెడ్డి



గొట్లగట్టు జెడ్పీ పాఠశాలలో..



తాళ్లూరు : నివాళులర్పిస్తున్న ఎంఈఓ సుబ్బయ్య, ఉపాధ్యాయులు



ముండ్లమూరులో సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు



పొతకమూరు జిల్లా పరిషత్ హైస్కూల్లో ఉపాధ్యాయులను సత్కరిస్తున్న విద్యార్థులు



దొనకొండ: రాధాకృష్ణన్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ప్రధానోపాధ్యాయుడు ఆదిమూలపు ప్రభుదాసు

మంత్రి చొరవతో రహదారి పనులు ప్రారంభం



పిడికిటివానిపల్లిలో రహదారి పనులు

పుల్లలచెరువు: మండలంలోని పిడికిటివానిపల్లిలో సోమవారం గడప గడపకు కార్యక్రమంలో రాష్ట్రపురపాలక శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ పాల్గొన్నారు. అందులో భాగంగా గ్రామస్తులు గ్రామంలోని మస్తానయ్య దర్గా నుంచి పిడికిటివానిపల్లి వెళ్లె రహదారి గుంతలు పడి ఇబ్బందులు పడుతున్నామని, సీసీ రోడ్డు, సైడు కాలువలు నిర్మించాలని మంత్రి సురేష్‌ను కోరారు. స్పందించిన మంత్రి సురేష్ వెంటనే అధికారులతో మాట్లాడి రూ.10 లక్షల నిధులు మంజూరు చేస్తున్నానని, మంగళవారం సాయంత్రంలోగ డస్టు పోయాలని అధికారులను ఆదేశించారు. మంగళవారం ఉదయం అధికారులు గ్రామంలోని మంత్రి ఆదేశించిన రహదారి పనులు ప్రారంభించారు. జరుగుతున్న పనులను సర్పంచ్ మస్తాన్ రెడ్డి పర్యవేక్షిస్తున్నారు. గ్రామస్తులు మంత్రి సురేష్‌కు కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

పొదుపు సంఘాలన్నీ అభివృద్ధి చెందాలి



వీఓఏలతో మాట్లాడుతున్న ఐబీ డీపీఎం కృపారావు

కొనకనమిట్ల: గ్రామాల్లోని పొదుపు సంఘాలన్నీ ఆర్థికంగా అభివృద్ధి చెందేలా అవగాహన కల్పించాలని వైఎస్సార్ క్రాంతి పథం ప్రత్యేకాధికారి ఐబీ డీపీఎం కృపారావు సూచించారు. మంగళవారం స్థానిక వైఎస్సార్ క్రాంతి పథం కార్యాలయంలో ఏరియా కోఆర్డినేటర్ సుధాకర్ పర్యవేక్షణలో గ్రామ సంఘ అసిస్టెంట్లతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. అన్ని గ్రామ సంఘాల సభ్యులు ప్రభుత్వ పథకాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. గ్రూపులన్నీ ఏ గ్రేడ్‌లో ఉండేలా సంఘ సమాచారం లోకోస్ యాప్‌లో నమోదు చేయాలన్నారు. రుణాలు సక్రమంగా చెల్లించాలని సూచించారు. సమావేశంలో ఐబీ డీపీఎం కృపారావు, బ్యాంక్ లింకేజి యాంకర్ పర్సన్ సుబ్బారావు, ఏసీఎం కర్నాటి గోపాలకృష్ణారెడ్డి, స్త్రీనిధి మేనేజర్ సులోచన, ఎల్‌సీ నాగభూషణం, సీసీలు యర్రా, రామయ్య, రాజయ్య, సురభయ్య, మండల సమాఖ్య అధ్యక్షురాలు దీనమ్మ, అకౌంటెంట్లు, వీఓఏలు పాల్గొన్నారు.

విద్యార్థులకు యూనిఫాం పంపిణీ



విద్యార్థులకు యూనిఫాం అందజేస్తున్న తారావాణి

పొదిలి: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు, పూర్వ విద్యార్థులు ముల్లా బడే, అన్నపురెడ్డి మాధవరెడ్డి ఆధ్వర్యంలో యూనిఫాంలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న ప్రిన్సిపాల్ తారావాణి మాట్లాడుతూ.. పూర్వ విద్యార్థులు తాము చదివిన కళాశాల విద్యార్థులకు యూనిఫాం క్లాత్‌తో పాటు, స్టిచ్చింగ్ కోసం ఒక్కొక్కరికి రూ.200 ఇవ్వడం అభినందనీయమన్నారు. వారిని ఆదర్శంగా తీసుకుని కళాశాల అభివృద్ధికి తోడ్పాటునివ్వాలని కోరారు. కార్యక్రమంలో కరీముల్లా బేగ్, అధ్యాపకులు షేక్.షబీనా, ఎం.రమణారెడ్డి, మాబుసుభాని, ఎల్.పద్మారావు, కె.వెంకటేశ్వర్లు, కె.కెజియా, ఎస్‌డీ యాస్మిన్, సుబ్బారెడ్డి, సుజాత తదితరులు పాల్గొన్నారు.

కుంట ఆక్రమణల పరిశీలన



కుంట స్థలాన్ని పరిశీలిస్తున్న అధికారులు

గిద్దలూరు రూరల్: పట్టణంలోని కాశిరెడ్డిరెడ్డి కుంట ఆక్రమణ స్థలాన్ని స్థానిక తహసీల్దార్ డి.సీతారామయ్య, కమిషనర్ వై.రామకృష్ణయ్యలు మంగళవారం పరిశీలించారు. కాశిరెడ్డి కుంట స్థలం ఆక్రమణకు గురైందని పట్టణానికి చెందిన బండారు జనార్దన్‌రెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు అధికారులు సర్వేయర్ సంజీవయ్యతో కుంటకు సంబంధించిన రికార్డులు పరిశీలించారు. ఆక్రమణ ఎంత మేరకు జరిగిందో గుర్తించి ఆక్రమణదారులకు నోటీసులు జారీ చేయాలని నిర్ణయించారు. ఆక్రమణలు తొలగించేందుకు చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు.

మౌలాలీకి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందజేత

తర్లుపాడు: మండలంలోని లింగారెడ్డికాలనీ ఎంపీపీ పాఠశాల హెచ్‌ఎం షేక్ మౌలాలి విశాఖలోని ఏ1 కన్వెన్షన్ హాల్లో గురుపూజోత్సవం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో విద్యా శాఖామంత్రి బొత్స సత్యనారాయణ చేతుల మీదుగా రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయనను ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి, ఎంపీపీ భూలక్ష్మి, జెడ్పీటీసీ సభ్యురాలు వెన్నా ఇందిర, సర్పంచ్ శిఖామణి, వైస్ సర్పంచ్ దాస్, పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులు అభినందించారు.

16 మందికి బెస్ట్ టీచర్ అవార్డులు

బోధనలో వినూత్నంగా అడుగులేస్తూ విద్యార్థుల ఉన్నతికి శ్రమిస్తున్న 16 మంది ఉపాధ్యాయులకు తర్లుపాడు ఎంఆర్సీలో గురుపూజోత్సవం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఎంఈఓ దేవరకొండ సుజాత, తర్లుపాడు లూథరన్ హైస్కూల్‌కు చెందిన నేలపాటి రాజకుమార్, తర్లుపాడు ఎంపీపీఎస్ పాఠశాలకు చెందిన షేక్ నాజీర్ అహమ్మద్, తర్లుపాడు ఎంపీపీఎస్ గరల్స్ పాఠశాలకు చెందిన నాగేళ్ల పాల్, సీతానాగులవరం ఎంపీపీఎస్ పాఠశాలకు చెందిన ఎం.సరోజ, నాగేళ్లముడుపు ఎంపీపీఎస్‌కు చెందిన వి పెద్దకాశయ్య, నాగేళ్లముడుపు ఎంపీపీఎస్‌కు చెందిన కృష్ణవేణి, మీర్జపేట ఎంపీపీఎస్‌కు చెందిన షేక్ హాఫీజా, జగన్నాథపురం ఎంపీపీఎస్‌కు చెందిన ఎస్.అంజనీకుమార్, సూరేపల్లి ఎంపీపీఎస్‌కు చెందిన కె.అరుణకుమారి, చెరువుకిందపల్లి ఎంపీపీఎస్‌కు చెందిన షేక్ మహబూబీ, కందళ్లపల్లి ఎంపీపీఎస్‌కు చెందిన బి.చలమయ్య, పోతలపాడు ఎంపీపీఎస్ జనరల్ నుంచి బి.కృష్ణవేణి, పోతలపాడు ఎంపీపీఎస్ జేఏ నుంచి సయ్యద్ ఖాశీంవలి, రాగసముద్రం ఎంపీపీఎస్‌కు చెందిన పి.రమాదేవి, ఓబాయపల్లి ఎంపీపీఎస్ నుంచి సీహెచ్ శ్రీనివాసులు, నాతనాంపల్లి ఎంపీపీఎస్ నుంచి ఎ.మహేశ్వరి బెస్ట్ టీచర్ అవార్డులు అందుకున్నారు.

పెంచిన విద్యుత్ చార్జీలు తగ్గించాలి

గిద్దలూరు రూరల్: పెంచిన విద్యుత్ చార్జీలను తక్షణమే తగ్గించాలని కోరుతూ సీపీఎం నాయకులు టి.ఆవులయ్య ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలోని తహసీల్దార్ డి.సీతారామయ్యను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద, మధ్య తరగతి ప్రజలు పెరిగిన విద్యుత్ చార్జీలను చెల్లించలేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ప్రభుత్వం పెంచిన విద్యుత్ చార్జీలను వెంటనే తగ్గించాలని కోరారు. సీపీఎం నాయకులు అన్వర్, శ్రీనివాసులు పాల్గొన్నారు.

పాఠశాలల్లో ముందస్తు కృష్ణాష్టమి వేడుకలు



కోలాటం వేస్తున్న వాసవీ విద్యార్థినులు



ఉట్టికొడుతున్న చిన్నారి

కంభం: స్థానిక వాసవీ విద్యానికేతన్, గౌతమి విద్యాసంస్థల్లో మంగళవారం ముందస్తు కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. చిన్నారులు క్రిష్ణుడు, గోపికల వేషధారణలు వేసి ఉట్టికొట్టారు. ఈ సందర్భంగా విద్యార్థుల నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. అనంతరం గురుపూజోత్సవాన్ని పురస్కరించుకొని ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. వేడుకల్లో వాసవీ విద్యా సంస్థల కరస్పాండెంట్ గోళ్ల సుబ్బరత్నం, గౌతమి విద్యాసంస్థల కరస్పాండెంట్ చేగిరెడ్డి భూపాల్‌రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అమరవీరుల స్థూప నిర్మాణానికి మట్టి సేకరణ

నాగులుప్పలపాడు: ఢిల్లీలో నిర్మాణం తలపెట్టిన అమరవీరుల స్థూపం కోసం ప్రతి గ్రామం నుంచి మట్టి సేకరణ నిర్వహిస్తున్నట్లు పొగాకు బోర్డు సభ్యులు పొద వరప్రసాదరావు అన్నారు. నా మట్టి నాదేశం కార్యక్రమంలో భాగంగా బుధవారం ఉప్పుగుండూరులో బీజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో మట్టి సేకరణ కార్యక్రమంలో భాగంగా పార్కులో మొక్క నాటి ప్రారంభించారు. అమరవీరులకు నివాళులర్పించే కార్యక్రమంలో అందరూ భాగస్వాములు కావాలని కోరారు. పార్టీ మండల అధ్యక్షుడు పెంట్యాల వెంకట సుబ్బారావు, గుండా శ్రీనివాసరావు, ఆత్మకూరు వాసు, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

ఆశ కార్యకర్తలు లక్ష్యాలు పూర్తి చేయాలి

మద్దిపాడు: ఆశ వర్కర్లు నిర్దేశించిన లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలని డీఎంహెచ్ఓ రాజ్యలక్ష్మి అన్నారు. మంగళవారం ఆశా డే సందర్భంగా ఆశ వర్కర్లు ఏఎన్‌ఎంలు, ఎంఎల్ హెచ్‌పీలకు ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె పాల్గొని ప్రసంగించారు. ఆశ వర్కర్లు యాప్‌లలో తమ ప్రగతి నమోదు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవాల్సిందేనన్నారు. త్వరిత గతిన మెరుగైన వైద్యం అందించడానికే విలేజ్ హెల్త్ క్లీనిక్‌లను ఏర్పాటు చేశారని, సేవే పరమావధిగా పని చేయాలని ఆమె ఆశ వర్కర్లకు సూచనలు చేశారు.